క్లుప్తంగా

సైబర్ నేరాలపై అవగాహన

జహీరాబాద్ టౌన్: సైబర్ నేరాలపై ప్రతిఒక్కరికి అవగాహన ఉండాలని చిరాగ్‌పల్లి ఎస్ఐ నరేష్‌కుమార్ అన్నారు. మొగుడంపల్లి మండలంలోని గుడ్‌పల్లి గ్రామంలో ఆదివారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు, ఓటీపీ నంబర్లు అపరిచితులతో పంచుకోవద్దన్నారు. అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదని తెలిపారు. సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందన్నారు. సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేస్తూ డబ్బులు కాజేస్తుంటారని చెప్పారు. విద్యార్థులు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.

గొర్రెల పెంపకంతో ఉపాధి



గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

కంది(సంగారెడ్డి): గొర్రెల పెంపకంతో గొల్ల, కురుమలు ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు ప్రభుత్వం సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేస్తోందని ఎంపీపీ సరళ పుల్లారెడ్డి, జెడ్పీటీసీ కొండల్‌రెడ్డి అన్నారు. ఆదివారం కంది మండల కేంద్రంలో లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కంది, చేర్యాల గ్రామాల సర్పంచ్‌లు విమలావీరేశం, ఎంపీటీసీ నందకిషోర్, ఉపసర్పంచులు మహమ్మద్ ఖాజాఖురైషి, చంద్రారెడ్డి, మండల పశువైద్యాధికారి ఇర్ఫాన్ సిద్ధిఖీ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రాయికోడ్ (అందోల్): మండలంలోని రాయిపల్లి గ్రామంలో ఆదివారం 12 మంది లబ్ధిదారులకు సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్ ఎంపీపీ మమత, మండల పశువైద్య అధికారి హర్షవర్ధన్‌రెడ్డి, నాయకులు అడివయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అత్యవసర చికిత్సకు రక్తదానం



రక్తం పాకెట్ అందజేస్తున్న ముజాహెద్ చిస్తీ

నారాయణఖేడ్: సిర్గాపూర్ మండలం కడ్పల్‌కు చెందిన ఓ మహిళ అనారోగ్యంతో ఆదివారం నారాయణఖేడ్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరింది. ఆమెకు అత్యవసరంగా బి పాజిటీవ్ గ్రూపు రక్తం అందించాలని వైద్యులు సూచించారు. ఈ ల 15న స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా స్థానిక బ్లడ్‌డోనర్స్ పు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించి సేకరించిన రక్తం పాకెట్లను స్థానిక ప్రాంతీయ ఆస్పత్రిలో బ్లడ్‌బ్యాంక్‌లో అందుబాటులో ఉంచారు. రోగి కుటుంబీకులు బ్లడ్‌నర్స్ గ్రూపు వ్యవస్థాపకులు ముజాహెద్‌చిస్తీని ఆశ్రయించారు. దీంతో ఆయన బ్లడ్ బ్యాంకుకు వచ్చి అవసరమైన గ్రూపునకు సంబంధించి ఒక యూనిట్ రక్తం పాకెట్‌ను బ్లడ్‌బ్యాంకు కేంద్రం పర్యవేక్షకులు సత్యంతో కలిసి రోగి కుటుంబసభ్యులకు అందజేశారు.

సీఎం సభకు భారీగా తరలి రండి

వట్‌పల్లి(అందోల్): ఈ నెల 23న మెదక్‌లో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ బహిరంగసభను జయప్రదం చేయాలని సంగారెడ్డి జడ్పీటీసీ, సీఎం సభ ఆందోల్–జోగిపేట మున్సిపల్ ఇన్‌చార్జి మనోహర్‌గౌడ్ అన్నారు. ఆదివారం అందోల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధి నుంచి 2500 మందిని తరలించాలని సూచించారు. నియోజకవర్గం నుంచి మొత్తం 25వేల మందిని తరలించేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. సీఎం సభను సక్సెస్ చేయడంలో కార్యకర్తలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చాపల వెంకటేశం, పడిగే సత్యం, గాజుల నవీన్, కోసికే సత్యం, ఉస నాగరాజు, మహేష్ యాదవ్, పింటూ, సంతోష్, గోపాల్, అనిల్, వినోద్‌రెడ్డి, గోరే, షకీల్, ఖలీల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మనోహర్‌గౌడ్

మురుగు కనుమరుగయ్యేదెన్నడో!



మురుగునీరుతో నిండిన వనం చెరువు

- హైకోర్టు ఆదేశాలతో చెరువులకు పూర్వ వైభవం వచ్చేనా..
- ఎస్టీపీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వనం, మేళ్ల చెరువులు పూర్తిగా డ్రైనేజీ నీటితో కాలుష్యమయ్యాయి. ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో చెరువులు నేడు పూర్తిగా కాలుష్యమయ్యాయి. ప్రధానంగా శేరిలింగంపల్లి, నల్లగండ్ల ప్రాంతాల నుంచి వచ్చే మురుగునీరు ఏళ్లుగా వనం చెరువులోకి చేరుతోంది. మురుగునీరు రాకుండా చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.

2021లో నిరాహార దీక్షలు

చెరువులోకి డ్రైనేజీ నీరు చేరకుండా చెరువులను కాపాడాలని కోరుతూ 2021లో స్వతంత్ర కౌన్సిలర్ కొల్లూరి భరత్ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు సైతం చేపట్టారు. అదేవిధంగా చెరువులోకి మురుగునీరు రాకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అధికారులు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దృష్టికి సైతం తీసుకెళ్లారు. అదే సంవత్సరం 2021లో మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి హైకోర్టును ఆశ్రయించగా గత నెల 20వ తేదీన వాదోపవాదనలు వినిపించారు.

ఉత్తర్వులు జారీ..

ఈ ఏడాది డిసెంబరులోపు వనం చెరువులోకి మురుగునీరు రాకుండా మురుగునీటి శుద్ధి ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తూ హైకోర్టు ఉత్వర్వులను జారీచేసింది. దీంతో స్థానికులు హైకోర్టు నిర్ణయం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి చెరువులోకి మురుగునీరు రాకుండా ఎస్టీపీ ప్లాంట్‌లను ఏర్పాటు చేసి చెరువులను కాపాడాలని మత్స్యకారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

చెరువులను పరిరక్షించాలి



చెరువుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని భావించాలి. తెల్లాపూర్‌లోని వనం, మేళ్ల చెరువులలోకి మురుగునీరు రాకుండా చర్యలు తీసుకోవాలని అనేకసార్లు సంబంధిత అధికారుల దృష్టి తీసుకెళ్లాం. 2021లో ఈ విషయంపై హైకోర్టును ఆశ్రయించం. కోర్టు ఉత్తర్వులు జారీచేయడంతో ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

– లలితాసోమిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్, తెల్లాపూర్

ఎస్టీపీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలి



వనం చెరువులోకి మురుగునీరు రాకుండా ఎస్టీపీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని హైకోర్టు ఆదేశిండం సంతోషంగా ఉంది. అధికారులు వెంటనే స్పందించి వనం చెరువు వద్ద ఎస్టీపీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలి. అదే విధంగా మిగతా చెరువులను కూడా కాపాడాలి.

– ఈశ్వరగారి రమణ, తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియేషన్ అధ్యక్షుడు

ప్రతిపాదనలు పంపించాం



హైకోర్టు ఆదేశాల మేరకు తెల్లాపూర్ వనం చెరువుతో పాటు కొల్లూర్‌లో మరో ఎస్టీపీ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేయాలని ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరుకాగానే ఎస్టీపీ ప్లాంట్‌లను ఏర్పాటు చేస్తాం.

– శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, తెల్లాపూర్

రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

- పీసీసీ ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి
- ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



నారాయణఖేడ్: రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నారాయణఖేడ్: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని నారాయణఖేడ్‌లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించడం, పంచవర్ష ప్రణాళికలతో స్థానిక సంస్థల బలోపేతం, దేశంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేసిన ఘనత రాజీవ్‌గాంధీదేనని కొనియాడారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు దారం శంకర్, వివేకానంద్, హన్మాండ్లు, సద్దాం, పీఏసీఎస్ చైర్మన్ శోభారాణి అశోక్‌రెడ్డి, వైస్ చైర్మన్ అంజిరెడ్డి, ముఖ్య నాయకులు గుండేరావు, కాశయ్య, షాదుల్, పండరిరెడ్డి, అర్జున్, మాణిక్యం, రాజు, శంకర్‌ముదిరాజ్, నారాయణజాదవ్ పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్ నివాసంలో రాజీవ్‌గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాహెర్, నాయకులు సాయిలు, నెహ్రూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్ చౌరస్తాలో..



హత్నూరలో..

హత్నూర (సంగారెడ్డి): దివంగత ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి హకీం అన్నారు. ఆదివారం రాజీవ్గాంధీ జయంతిని మండలం దౌల్తాబాద్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రియాజ్ అలీ, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కృష్ణ, సర్పంచ్ వెంకటేశం, నాయకులు పాల్గొన్నారు.



జహీరాబాద్ టౌన్: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

స్థానిక పార్టీ కార్యాలయంలో..

జహీరాబాద్ టౌన్: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింలు, మండల అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, ఉదయ్‌కుమార్, ఖాజా, గోపాల్, భీమయ్య పాల్గొన్నారు.

టెలికాంలో మార్పుల ఘనత రాజీవ్‌దే..



పటాన్‌చెరు టౌన్: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పటాన్‌చెరు టౌన్: ఐటీ టెలికాం రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్‌గాంధీదేనని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్, యువరాజ్, గోపాల్ కిషన్, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జిన్నారంలో..



జిన్నారంలో...

జిన్నారం(పటాన్‌చెరు): రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం కాంగ్రెస్ నాయకులు జిన్నారంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డెకృష్ణ, సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కల్హేర్(నారాయణఖేడ్): రైతు రుణమాఫీ చేయడంతో సిర్గాపూర్ మండలంలోరని నల్లవాగులో ఆదివారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తనయుడు ఎంబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ రోషన్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంజీవరావు, ఉపసర్పంచ్ భూషణం, నాయకులు నర్సింలు, వెంకటేశం పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రోషన్‌రెడ్డి, రైతులు

ఘనంగా కొత్త పీరు సవారీ



కొత్త పీర్ ఊరేగింపులో గ్రామస్తులు

హత్నూర(సంగారెడ్డి): హత్నూర మండలంలోని నస్తీపూర్ గ్రామంలో ఆదివారం కొత్త పీరు సవారీ ఊరేగింపును కుల, మతాలకతీతంగా ప్రజలు ఘనంగా నిర్వహించారు. గత రెండు మూడు రోజులుగా గ్రామంలో కొత్త పీరు సవారీ నిర్వహించి ఆదివారం అసైదుల ఆటలాడుతూ ఊరేగింపు ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

కాంగ్రెస్‌లో చేరికలు



కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

నారాయణఖేడ్: కల్హేర్ మండలంలో బీబీపేట్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆదివారం నారాయణఖేడ్‌లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో వై.దేవిరెడ్డి, నర్సారెడ్డి, వెంకట్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, గుండు దేవేందర్‌రెడ్డి, వై.సంజీవరెడ్డి, సాయిలు, విఠల్‌రెడ్డిలు తదితరులు తమ అనుచరులతో కాంగ్రెస్‌లో చేరగా వారికి సంజీవరెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు వినోద్ పాటిల్, కిషన్ నాయక్, శ్రీకాంత్, కృష్ణ, అర్జున్, ఏసన్న పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని ఆర్యనగర్‌లో ఆదివారం నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 6గంటలకు భక్తులు రామ మందిరం నుంచి భజనలు, కీర్తనలు చేసూకుంటూ ఆర్యనగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. అధికసంఖ్యలో తరలివచ్చిన భక్తులతో ఆర్యనగర్ కాలనీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ప్రతి వారం నిర్వహించే నగర సంకీర్తనకు మంచి ఆదరణ లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం భక్తులకు అల్పాహారం పంపిణీ చేశారు.

వికలాంగుల ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తు చేసుకోండి

మునిపల్లి(అందోల్): సదరం క్యాంపు కార్యక్రమంలో భాగంగా వికలాంగుల ధ్రువీకరణ పత్రాలకు మీ–సేవలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ హరినందర్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 22న స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. సదరం క్యాంపు ఈ నెల 29వ తేదీన సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్ టౌన్: న్యాల్‌కల్ మండలంలోని రాఘవపూర్‌కు చెందిన వార్డు సభ్యులు సలీం, బాలయ్యలు తన అనుచరులతో కలిసి ఆదివారం ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వీరికి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్‌రెడ్డి, మహమూద్‌అలీ, విజయ్‌పాటిల్, సంగయ్య పాల్గొన్నారు.



కార్యాలయ ఆవరణలో క్యూలో నిల్చున్న రైతులు

యూరియా కోసం బారులు

కొల్చారం(నర్సాపూర్): యూరియాకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. ఆదివారం మండలంలోని రంగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి 450 బస్తాల లోడ్‌తో లారీలో యూరియా వచ్చింది. సమాచారం తెలుసుకున్న గ్రామానికి చెందిన రైతులతో పాటు పరిసర గ్రామాల రైతులకు పెద్ద ఎత్తున తరలిరావడంతో సంఘం ఆవరణ మొత్తం రైతులతో నిండిపోయింది. దీంతో రైతులు యూరియా కోసం ఎగబడటంతో గందరగోల వాతావరణం నెలకొంది.

బీజేపీని బలోపేతం చేయాలి

జహీరాబాద్ టౌన్: బీజేపీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని కర్నాటక రాష్ట్రంలోని బీదర్ దక్షణ నియోజకవర్గం ఎమ్మెల్యే శైలేందర్ కోరారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన పార్లమెంట్ ప్రవాస్ యోజన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశంలో తాజా రాజకీయ పరస్థితులపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథ్, నాయకులు రాంచందర్ రాజనర్సింహ్మా, సుధీర్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌గుప్తా, నరేష్ పాటిల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శైలేందర్

నూతన కమిటీ ఎన్నిక

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పట్టణ యాదవ్ సంఘం నూతన కమిటీని ఆ సంఘం అధ్యక్షుడు దేవయ్యయాదవ్ సమక్షంలో ఆదివారం ఎన్నుకున్నారు. పట్టణ యాదవ సంఘం ఉపాధ్యక్షులుగా పెద్దగొల్ల మల్లేష్ యాదవ్, కృష్ణయాదవ్, జనరల్ సెక్రెటరీగా నరసింహయాదవ్, ఆర్గనైజర్ సెక్రెటరీగా మహేష్‌యాదవ్, ట్రెజరర్‌గా మల్లేష్‌యాదవ్, జాయింట్ సెక్రటరీలుగా భిక్షపతియాదవ్, నరసింహా యాదవ్, భీమయ్య యాదవ్, సభ్యులుగా శ్రీశైలం యాదవ్, వెంకటేష్ యాదవ్, జంగుల యాదవ్, నాగరాజు యాదవ్‌ను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను యాదవ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.

నేడు ప్రవాస్ యోజన సమావేశం

నారాయణఖేడ్: ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా ఈ నెల 21న సోమవారం ఉదయం 10గంటలకు నారాయణఖేడ్‌లోని సాయిబాబా ఫంక్షన్‌హాల్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కొటాలే రజినీకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కర్ణాటకలోని బీదర్ జిల్లా బసవకల్యాణ్ ఎమ్మెల్యే శరణుశాల్గర్కర్ హాజరవుతున్నారని చెప్పారు. నియోజకవర్గంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పార్థీనియం గడ్డి నిర్మూలనపై అవగాహన

జహీరాబాద్ టౌన్: సిరిసిల్ల జిల్లా కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన కళాశాల, మేజర్ల కళాశాల విద్యార్థులు మండలంలోని రంజోల్ పరిధిలోని బాబానగర్‌ను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా పార్థీనియం గడ్డితో కలిగే దుష్పరిణామాలు, నిర్మూలనపై బాబానగర్ పార్టీనియం మొక్కలతో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను వివరించారు. పార్టీనియంతో చర్మవ్యాధులు, ఆస్తమా, ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తుతాయని చెప్పారు. ఈ గడ్డి తిన్న పశువుల పాల ద్వారా మనుషుల్లోకి విషపూరితాలు చేరుతాయన్నారు. ఇంటి పరసరాలతో పాటు పొలాల వద్ద ఉన్న పార్టీనియంను నివారించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్, విద్యార్థులు మంగరాజు, కృష్ణకాంత్, భవానీ, బాలరాజ్, వైద్యనాథ్, ప్రసాద్ బాబు, శేఖర్ పాల్గొన్నారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మి పోషకా హారంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

లోక కల్యాణార్థం పాదయాత్ర



ఆదిలక్ష్మి ఆశ్రమంలో పాదయాత్ర బృందం సభ్యులు

కోహీర్(జహీరాబాద్): యావత్ ప్రపంచ ప్రజలు సుఖసంతోషాలతో ప్రశాంతమైన జీవనం గడపాలని కోరుతూ లోక కల్యాణార్థం నిర్వహిస్తున్న పాదయాత్ర ఆదివారం కోహీర్ మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా మండలంలోని వెంకటాపూర్ ఆదిలక్ష్మి ఆశ్రమంలో కోహీర్ సమాజ సేవా సమితి సభ్యులు ఘనస్వాగతం పలికారు. కర్ణాటకలోని ఎస్‌గొంది నుంచి ఈ నెల 18వ తేదీన బయలుదేరిన 22 మంది సభ్యుల బృందం 15 రోజుల పాటు పాదయాత్ర నిర్వహించి పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీశైలం చేరుకుంటుందని బృందం సభ్యులు ధన్‌రాజ్ పాటిల్ తెలిపారు. గతంలో నాలుగుసార్లు పాదయాత్ర నిర్వహించామని, ప్రస్తుతం ఐదోసారి పాదయాత్రను కొనసాగిస్తున్నామని తెలిపారు. పాదయాత్రలో గురుపాదప్ప, సిద్దప్ప కోరే, జనార్దన్ రెడ్డి, చంద్రశేఖర్‌పాటిల్, రాజుపాటిల్, ప్రభు పాటిల్, సమాజ సేవా సమితి అధ్యక్షుడు సత్యనారాయణ, వ్యవస్థాపకులు కిషన్ ప్రకాష్, సభ్యులు నర్సింహులు, శ్రీనివాస్, యాదగిరి, చంద్రశేఖర్, ప్రవీన్, లక్ష్మణ్, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

సదాశివపేట(సంగారెడ్డి): సదాశివపేట ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగుల విజయ్‌కుమార్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సదాశివపేట పట్టణంలో ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగుల విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా జయచింతన్, కోశాధికారిగా కర్ణాకర్, గౌరవ అధ్యక్షుడిగా బిట్లరాజు, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, సంగమేశ్వర్, కార్యదర్శులుగా మహేష్, గొల్లపల్లి శ్రీనివాస్, వాసకారి రఘు, నిజాంపూర్ శ్రీనివాస్, పీఆర్‌ఓగా సత్యనారాయణ, సలహాదారులుగా దేశెట్టి సంగమేశ్వర్, మల్లేశం, కార్యవర్గ సభ్యులుగా చీమలదరి మల్లేష్, షేక్ ఇస్మాయిల్, శివశంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.